జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

## కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయం

### దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించిన

# దత్త క్షేత్రాలు

- దత్త నామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- కన్నుల పండుగగా దత్త జయంతి ఉత్సవాలు
- ఎత్తిపోతలలో దత్త భక్తుల ఆధ్యాత్మిక శోభ



నాగార్జునసాగర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ పట్టణంలో గురువారం దత్తాత్రేయ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు ముఖ్యంగా,పట్టణంలోని ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రాలైన స్థానిక దత్త పీఠం,చారిత్రక గగన్ దేవాలయం,ప్రముఖ సాయిబాబా మందిరం లలో దత్తాత్రేయ స్వామివారిని ఆరాధిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గుంటూరు జిల్లా మాచర్ల మండలం లో పుణ్యక్షేత్రమైన ఎత్తిపోతల లోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి వేడుకలను వైభ నిర్వహించారు అర్చకులు...మిగతా 2లో



### పదవ తరగతి ఉత్తీర్ణత

## శాతం నూటికి నూరు శాతం ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

ఆలేరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి

పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఆకస్మికతనికి చేసి ఈ సందర్భంగా విద్యార్థులతో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ పర్యవేక్షించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కావలసిన అనేక సూచనలను వివరించారు. మీ జీవితాల్లో వెలుగును మేము చవి చూడాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ఆవరణను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులు, ప్రిన్సిపల్ వెంకటమ్మ, జోనల్ ఆఫీసర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### స్వామి వారి తిరుమంగై ఆళ్వార్

# తిరు నక్షత్ర ఉత్సవం

యాదగిరిగుట్ట డిసెంబర్4(ప్రజా జ్యోతి)

కైంకర్యదురందరులు భగవంతుని యందు అపార భక్తిజ్ఞాన వైరాగ్య సంపన్నులైన తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవము సందర్భముగా ఉదయం విశేష తిరుమంజన స్వప్నము ముఖ మండపములో ప్రబంధసేవాకాలము దివ్య ప్రబంధ అధ్యాపకస్వాములచే నిర్వహింప బడినది





సాయంకాలము స్వామివారి మరియు తిరుమంగైఆళ్వార్ పురవీధి సేవ దివ్య ప్రబంధసేవాకాలము రాత్రి నివేదన తీర్థప్రసాద గోష్టి తో ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవము నిర్వహించారు



## యాదగిరి గుట్ట ప్రచార రథం సిద్ధం

వార్త 2లో

## బార్ అసోసియేషన్ అధ్వర్యంలో దంతూరి సత్తయ్యకి ఘన సన్మానం



2 లో..

# కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

స్థానిక ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల్లో 90 శాతం మంది విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి%-%సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. ఈ పథకాల ప్రభావంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారు అని చెప్పారు. అలాగే పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి, ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచుతున్న విశ్వాసం ఎన్నికల్లో స్పష్టంగా కనబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, గునిగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్వర్యంలో దంతూరి సత్తయ్య కి ఘన సన్మానం

## - సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా బాధతలు స్వీకరణ

## - ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరు



**రామన్నపేట, డిసెంబర్ 04 ప్రజా జ్యోతి**

రామన్నపేట అదనపు కోర్టు కి సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఎంపికై బాధ్యతలు చేపట్టిన దంతూరి సత్తయ్య కి రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.మస్జిద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హొదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల డేవిడ్, నకిరేకంటి మోగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురూ శ్రీనివాస్, ఎండీ.అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి సిపిఐ పార్టీ మద్దతు



**రామన్నపేట డిసెంబర్ 04 ప్రజా జ్యోతి**

రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గరిక సత్యనారాయణ గెలుపుకు సిపిఐ పార్టీ మద్దతిస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ తెలిపారు. గురువారం నాడు కాంగ్రెస్,సిపిఐ పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చర్చల అనంతరం సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి గరిక సత్యనారాయణ గెలుపుకు మద్దతిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, ఎండి నాజర్, బొడ్డు సురేందర్ రావు, గోదాసు శ్రీమన్నారాయణ, ఎండి అక్రమ్, కోట సుధాకర్, రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య మరియు ఇరు పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ప్రచార రథం సిద్ధం



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 04( ప్రజా జ్యోతి ):**

ధర్మ ప్రచార నిమిత్తం భక్తులలో ఆధ్యాత్మిక భావము పెంపొందించే%శీ%దుకు, ఆలయ విశిష్టత, ప్రచార నిమిత్తము ఏర్పాటు చేయబడిన దేవస్థాన ప్రచార రథము మళ్లీ సిద్ధమైంది.

గత కొంతకాలము రిపేరు లో ఉండి వాడుకలో లేనందున టెంపుల్ ఈవో వెంకట్రావు మరల ప్రచారరథమునకు అన్ని రిపేర్లు చేయించి పూర్తి స్థాయిలో ఆదునీకరించి రాష్ట్ర వ్యాప్తముగా మారుమూల ప్రాంతములలో భక్తుల సౌకర్యార్థము శ్రీ స్వామి వారి కళ్యాణం నిర్వహించి ప్రచారం గావించుటకు ప్రచార రథం సిద్ధం చేశారు. అందులో భాగంగా మొదటగా ఈ డిసెంబర్ మాసం మూడవ, నాలుగవ వారంలో భూపాలపల్లి, నాగర్ కర్నూలు జిల్లాలలో ప్రచార రథము ద్వారా భక్తులకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు అందజేయుచు శ్రీ స్వామి వారి కళ్యాణము అత్యంత వైభవముగా నిర్వహించవలసినదిగా సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. భూపాలపల్లి లో కళ్యాణమహోత్సవ నిర్వహణకు ఏఈఓ నవీన్, నాగర్ కర్నూల్ కల్యాణ మహోత్సవ నిర్వహణకు ఏ ఈ ఓ జి రఘు తదితరులను నోడల్ అధికారులుగా నియమించారు. ఆయా ప్రాంత అధికారులు, ప్రముఖులతో సమన్వయము ఏర్పాటు చేసుకొని వైభవముగా కళ్యాణము నిర్వహించుటకు టెంపుల్ ఈవో ఆదేశాలు ఇచ్చారు. ఇక నుంచి దశల వారీగా వివిధ ప్రాంతములకు దేవస్థాన ప్రచార రథమును పంపుచు ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మిక కార్యక్రమములను విస్తృతముగా ప్రచారము చేస్తామన్నారు.

# సర్నేనిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తా

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య

రామన్నపేట, డిసెంబర్ 4(ప్రజా జ్యోతి)

సర్నేనిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్ర గంగయ్య అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. జిపి పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు తాను ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.



# దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించిన దత్త క్షేత్రాలు

## దత్త నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

## కన్నుల పండుగగా దత్త జయంతి ఉత్సవాలు

## ఎత్తిపోతలలో దత్త భక్తుల ఆధ్యాత్మిక శోభ

(మొదటి పేజీ తరువాయి)

వీర దత్త ప్రసాద్,రాజ శేఖర్ శర్మ,శ్రీ పాద సుబ్రహ్మణ్ శర్మ,దత్త కుమార శర్మ ల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.గురజాల డీఎస్పీ జగదీష్ పర్యవేక్షణ లో విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలో 80 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిట్టు నర్సింహారావు,బిట్టు శ్రీనివాసరావు నడ్డి పెద్దిరాజు, పసుపులేటి రోహిత్,పగడాల నాగేశ్వరరావు,బట్టు సత్యనారాయణ,కొండ సవరయ్య,తీర్థాల నసారయ్య, తదితరులు పాల్గొన్నారు.





# 3వ వార్డులో జోరుగా ప్రచారం



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

మూడో వార్డులో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బిజెపి అభ్యర్థి పైళ్ళ ప్రసన్న ప్రశాంత్ ఇంటింట ప్రచారం వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరవుతుండటంతో వార్డులో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

# గుండాల్లో సెమీ క్రిస్మస్ సందడి

## - సేవాస్ఫూర్తి పరచిన కాంతారావు కుటుంబం



**గుండాల, డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని విశ్వవాణి చర్చి ప్రాంగణంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆధ్యాత్మిక సందేశాలతో పాటు సేవాభావానికి వేదికగా నిలిచాయి. పాస్టర్స్ సంఘస్తులకు, గ్రామస్థులకు క్రీస్తు ప్రేమ సేవ మానవత్వం సందేశాలను ఆశీర్వాద వచనాలతో అందించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో సేవలందించిన కాంతారావు కుటుంబం ముందుకు వచ్చి, సంఘ సభ్యులకు, పేదలకు, వృద్ధులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రిస్మస్ స్ఫూర్తి అయిన దానధర్మం పేదలకు అండగా ఉండాలి అనే సందేశాన్ని ఆచరణలో చూపించిన కుటుంబాన్ని ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈకార్యక్రమంలో పాస్టర్స్ వెంకటయ్య, అనిల్ బాబు, భాస్కర్, సురేష్, విశ్వాసులు బొజ్జగాని శారదా, రాజకుమార్, ప్రభాకర్, ధార సతీష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా..!

**వెంపటి గ్రామ స్వతంత్ర అభ్యర్థి ఇరుగు రేణుక**

తుంగతుర్తి, డిసెంబర్ 4,(ప్రజా జ్యోతి):
ప్రజలు ఆశీర్వదిస్తే, సర్పంచిగా గ్రామానికి సేవలు చేస్తానని, ఓటు వేసి నన్ను గెలిపించాలని ఇరుగు రేణుక మురళి ప్రజలను వేడుకున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా ఇరుగు మురళి బరిలోకి దిగారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.... యువత రాజకీయాల్లోకి రావాలని సంకల్పంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నట్లు తెలిపారు. నేను సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఒకసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని రేణుక గ్రామస్తులను కోరారు.



# గ్రామాభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకున్న సర్పంచ్ అభ్యర్థి .. బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూర్ ఎం డిసెంబర్ ( ప్రజా జ్యోతి)**

మన గ్రామ అభివృద్ధి కోసం సరికొత్త దిశగా తీసుకెళ్లే సంకల్పంతో బీసీ ధనలక్ష్మి చందర్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ ముందుకొచ్చారు. గ్రామంలోని ప్రతి వర్గం ప్రజలకు సమాన న్యాయం, పారదర్శక పాలన, శుభ్రమైన వాతావరణం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని ముందుకు








సాగుతానని తెలిపారు. తాను ప్రజల నమ్మకాన్ని పొందటానికి కాకుండా, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయడం తన ప్రధాన బాధ్యత అని ధనలక్ష్మి అన్నారు. విద్య, వైద్యం, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలను గ్రామానికి మరింత దగ్గర చేయడానికి కట్టుబడి ఉన్నానని ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి, యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి, మహిళల ఆత్మనిర్భరతను బలోపేతం చేయాలి అనే లక్ష్యాలతో ముందుకు వస్తున్న తనకు ప్రజలు ఆశీర్వాదం అందిస్తారని ధనలక్ష్మి నమ్మక వ్యక్తం చేశారు. సామాజిక సేవలో గత కొన్నేళ్లుగా చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేసిన ధనలక్ష్మి, ఈసారి అధికారికంగా సేవ చేసే అవకాశం కోరుతున్నారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి శంకుస్థాపన చేసే నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఆమె అభ్యర్థిత్వానికి మంచి స్పందన లభిస్తోంది. "మన గ్రామం %-% మన అభివృద్ధి" అనే నినాదంతో ధనలక్ష్మి చందర్ గౌడ్ తన ప్రచారాన్ని ప్రారంభించారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**ఆలేరు డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థ ఎన్నికలలో అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి ఆశీర్వదించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంతి మహేందర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజిపేట గ్రామంలో పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అడిగి కత్తెర గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, జిల్లా



నాయకులు మొరిగాడి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ మహేందర్, బంజారాపు రవి, దూడల శ్రీధర్, చిలుకు వెంకటేశు, రామ నర్సయ్య, శ్రీను, నిరోషా, రమ్య, శ్రీను, అనసూయ, తిరుమలేష్, మల్లయ్య, ప్రశాంతు సునిత, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం

**ఆలేరు డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సర్పంచ్ అభ్యర్థి తిరుపలీ బాబు రెడ్డిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, వెంకటేష్ ,అశోక్, సుప్రదీప్ ,బుచ్చయ్య, లక్ష్మారెడ్డి ,రవి, వీరస్వామి, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేటలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నూతన ఆఫీస్ ప్రారంభం

### జీవిత బీమాతో భద్రత ఆర్థిక ప్రయోజనాలు

### హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి వివిధ రకాల ప్రొడక్టులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04(ప్రజాజ్యోతి**

):హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు అందిస్తున్న వివిధ రకాల లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ బిజినెస్ హెడ్ రమేష్ లంక, వరంగల్ రీజియన్ హెడ్ రాంబాబు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఏర్పాటు చేసిన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించి మాట్లాడారు.భవిష్యత్తులో ఎదురయ్యే వివిధ రకాల ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు లైఫ్ ఇన్సూరెన్స్ ఉపయోగపడు తుందన్నారు.జీవిత బీమా చేయడం ద్వారా భద్రతతో పాటు పలు రకాల ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు.మనకు ఉన్న ఆర్థిక లక్ష్యాలు,అవసరాలకు సరిపడా ప్రొడక్ట్స్ ఎంచుకోవడం ముఖ్యమని అన్నారు.హెచ్‌డీఎఫ్‌సీ ఇన్సూరెన్స్ కంపెనీ వారు లైఫ్ ఇన్సూరెన్స్,టర్మ్ ఇన్సూరెన్స్,పొదుపు పథకాలు,యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లు,చిల్డ్రన్స్ ప్లాన్‌లు,రిటైర్‌మెంట్ ప్లాన్స్ వంటి వివిధ రకాల జీవిత బీమా ఉత్పత్తులను అందిస్తుందన్నారు.ఈ



ప్రొడక్ట్స్ బీమా,ఆర్థిక రక్షణ,పొదుపు, టాక్స్ బెనిఫిట్స్ వంటి ప్రయోజనాలను సమకూరుస్తాయని తెలిపారు. కస్టమర్లకు,అడ్వైజర్లకు ఈ నూతన బ్రాంచ్ ద్వారా మరింత సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు అప్పం శ్రీనివాసరావు,ముప్పారపు నాగేశ్వరరావు,ఏరియా హెడ్ జయప్రకాష్,సీనియర్ బ్రాంచ్ హెడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు 5,6,7 తేదీలకు వాయిదా

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):**

డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించవలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మూలంగా డిసెంబర్ 10, 11,




12 తేదీలలో నిర్వహించవలసిన రాష్ట్ర మహాసభల నిర్వహణ ఇబ్బంది అవుతున్నదనీ కాబట్టి ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మహాసభలను జనవరి 5 ,6, 7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.ఇట్టి విషయాన్ని జిల్లాలో ఉన్న విద్యార్థులు,ప్రగతిశీల వాదులు,విద్య అభిమానులు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నాయకులు ప్రవీణ్,మహేష్,వినయ్,నవీన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు.. డి.ఎస్.పి. ప్రసన్న కుమార్..

**నూతనకల్.. డిసెంబర్ 04 ప్రజా జ్యోతి :**

ఈ నెల 11న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సర్పంచ్,వార్డ్ సభ్యుల అభ్యర్థులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలు నిర్వహించుకోవాలని , ఎన్నికల నియమాలని ఉల్లంఘించినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో అనవసరంగా చిన్నచిన్న తగాదాలు జరిగినా, వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఇప్పటికే ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం,డబ్బు, మద్యం, బహుమతులను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని తెలిపారు.ప్రచారం సమయంలో అనుమతులు మేరకే మైక్ సెట్ లను,వాహనాలను ఉపయోగించాలని,సోషల్ మీడియాలో ఉద్రిక్తత కలిగించే పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు.గ్రామాలలో సమావేశాలు పెట్టాలన్న, పాదయాత్రలు చేయాలన్న ముందస్తుగా అధికారుల అనుమతులు తప్పనిసరి అని అన్నారు.జిల్లాలో 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని అన్నారు.ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేయవలసిన ఖర్చులను ఎక్స్పెండిచర్ అధికారి వివరించారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంగా వాహనాలు కానీ,వ్యక్తులు కానీ ఉండే విధంగా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి సునీత,తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగరాజు,ఎక్స్పెండిచర్ అధికారి, వివిధ పార్టీల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అరుణను గెలిపించాలి



**ఆలేరు డిసెంబర్ 4 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తమ్మలి అరుణ ఆశయను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి నరేందర్, వెంకటేష్, బండి రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అత్యవసర సమయంలో పోలీసుల సహాయం తీసుకోవాలి



**ఆలేరు డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

విద్యార్థిని విద్యార్థులు అత్యవసర సమయంలో పోలీసుల సహాయం తీసుకోవాలని జిల్లా ఎసిపి శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నామినేషన్ క్లస్టర్లతో పాటు మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ స్కూల్ మరియు కాలేజీలను సందర్శించి చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యాలు మరియు పాత్ర స్పష్టత ఉండాలన్నారు చదువులో కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకని గూడెం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి - కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్



నార్కట్ పల్లి, డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి): మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొండపాకని గూడెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ పోటీ చేస్తున్నాను. నా యొక్క గుర్తు ఉంగరం, కొండపాక నీగూడెం గ్రామ ప్రజలందరూ నేను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తించి, నాపై నమ్మకంతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# పట్టణం లో పసికందు మృతదేహం కలకలం

**భువనగిరి,డిసెంబర్ 4**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని హన్మాపూర్ బ్రిడ్జ్ క్రింద ఇంక్రిడబుల్ ఇండియా వెంచర్ లో ఒక,చిన్న పసికందు ఉండటాన్ని వెంచర్ లో ప్లాట్ చూడడానికి వచ్చిన స్థానికులు మీడియా కు సమాచారం అందించారు. మీడియా ద్వారా సమాచారం అందుకున్న ఎండీ ఇంతియాజ్ వెంటనే ఎక్కడైతే మృతదేహం ఉందొ అక్కడికి చేరుకొని,భువనగిరి పట్టణ





పోలీసులు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్,సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నర్సయ్య వెంటనే చేరుకొని పసికందు మృతదేహాన్ని,ఏరియా ఆసుపత్రి కి అంబులెన్స్ లో తరలించడం జరిగింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.ఇంతటి దారుణానికి ఒడి గట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ లు మీడియా కు తెలిపారు.

# గ్రామ శాఖ సూచించిన అభ్యర్థినే గెలిపించాలి..

**నూతనకల్.. డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సూచించిన అభ్యర్థినే గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,వెంకేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి లు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం గత పది సంవత్సరాల నుండి ప్రతిపక్షంలో ఉండి పోరాడిన కార్యకర్తకే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని అతనికి ఓటు వేసి గ్రామస్తులు



గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంట బుచ్చిరెడ్డి, బాణాల వీరారెడ్డి,కుంట పవన్ రెడ్డి,పాల్వాయి వెంకన్న, ఎనగందుల సోమయ్య పాల్వాయి రాములు, పాల్వాయి పరశురాం,రాజశేఖర్,గంధసిరి శ్రీధర్,పాల్వాయి కార్తీక్,మాతంగి మహేష్,పాల్వాయి గణేష్,హర్ష లింగయ్య పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు శిశు విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలి

**హాలియా,డిసెంబర్(ప్రజా జ్యోతి)**

ప్రతి అంగన్వాడి టీచర్ బాల్య వివాహాలు శిశు విక్రయాలు,9 అక్రమ దత్తతలు జరగకుండా తమ పరిధిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ అంగన్వాడి టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు శిశువిక్రయాలు బాల్య వివాహాలు అక్రమ దత్తత బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా కృషి చేయాలని అన్నారు.బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోలీస్ 100 కు సమాచారం అందించాలని కోరారు.18 సంవత్సరాలలోపు బాలలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన వారికి ప్రతినెల 4000 ఆర్థిక సాయం పొందవచ్చు అని తెలిపారు.పిల్లలు




లేని దంపతులు ఐసిడిఎస్, సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని దత్తత చేపట్టవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి,సిడిపిఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి,డిసిపిఓ గణేష్,ఎల్సిపిఓ వెంకన్న,డిసిపి యు మహేష్,రమణి,టీఎంసీ పద్మ, వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలు, పాల్గొన్నారు.

# మండలంలో 256వార్డులకు 27 వార్డులు ఏకగ్రీవం

## -రాజన్నగూడెం క్లస్టర్ పరిధిలోని 17వార్డులకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు



**నిడమానూరు,డిసెంబర్ 04(ప్రజాజ్యోతి):**

రెండో విడతల్లో ఎన్నికల భాగంగా నిడమానూరు మండలంలో 29సర్పంచ్ స్థానాలకు 254మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 162మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో,256 వార్డు స్థానాలకు గాను 632మంది సభ్యులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా 554మంది పోటీలో నిలిచారు.ఇది ఇలా ఉంటే మండలంలోని 9క్లస్టర్ గాను గ్రామాల్లో వార్డులు రాజన్నగూడెం క్లస్టర్ లో మూడు గ్రామాల్లోని కొన్ని వార్డులకు ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేశారు.నవంబర్ 30నుంచిడిసెంబర్ 02వరకునామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది..అదేవిధంగా స్క్రూటినీ లో నామినేషన్లు తిరస్కరణ గురికాకపోవడంతో..ఆయా గ్రామాల్లో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన ఒక్కొక్క అభ్యర్థులు ఏకగ్రీవం ఎన్నికైనట్లే...కానీ అధికారికంగా డిసెంబర్ 6న విత్ డ్రాలు సమయం ముగిసిన తరువాత వారిని ఆయా గ్రామాల్లో వార్డు స్థానాలకు ఆ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపిడిఓ హిమబిందు పేర్కొన్నారు.అదేవిధంగా మండలంలోని రాజన్నగూడెం క్లస్టర్ లోని మార్లగడ్డక్యాంపు గ్రామంలో 1 వార్డు సభ్యులు ,2వార్డు సభ్యులు,3వార్డు సభ్యులు,4వార్డు సభ్యులు,5వార్డు సభ్యులు,6వార్డు సభ్యులు,7వార్డు సభ్యులు,8వార్డు సభ్యులు మాత్రమే ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేయడం తో వీరు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.అదేవిధంగా పార్వతీపురంలో ఆరు వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.వాటిలో 2వార్డు సభ్యులు ,3వార్డు సభ్యులు,4వార్డు సభ్యులు,6వార్డు సభ్యులు,7వార్డు సభ్యులు,8వార్డు సభ్యులు మాత్రమే ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేయడంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. దీంతో పాటు వడ్డెరిగూడెం గ్రామంలో 3వార్డులు ఏకగ్రీవం కానున్నాయి.వాటిలో 2 వార్డు సభ్యులు ,3వార్డు సభ్యులు,4వార్డు సభ్యులు మాత్రమే ఒక్కొక్క నామినేషన్ దాఖలు చేయడంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.ఇది ఇలా ఉంటే మార్లగడ్డ క్యాంపు సర్పంచ్ అభ్యర్థిగా ముగ్గురు అదేవిధంగా తుమ్మడం క్లస్టర్ లో ఇండ్లకోటయ్యగూడెంలో 5వార్డులు,ముప్పారం క్లస్టర్ లో వేంపాడులో రెండు వార్డులు,గుంటికగూడెంలోఒక్కవార్డులు , ఊట్కూరు క్లస్టర్ పరిధిలో ఎర్రగూడెం, ఎర్రబెల్లి క్లస్టర్ పరిధిలోని బంటువారిగూడెంలో ఒకొక్కవార్డులు ఎన్నిక కానున్నాయి . అదేవిధంగా మండలంలోని 256వార్డులకు గాను 27 వార్డు సభ్యులు ఆయా స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు ఏకగ్రీవ ఎన్నిక కానున్నాయి .



# అభివృద్ధే నా లక్ష్యం - ఉస్తేల నారాయణరెడ్డి

### సీపీఐ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**చింతలపాలెం, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉస్తేల నారాయణరెడ్డి అన్నారు. సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం చింతలపాలెం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఉస్తేల నారాయణరెడ్డి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులకు సంబంధించిన అనేక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉన్నాయని. ఈ పరిస్థితిని మార్చడానికి అవకాశం ఇవ్వాలని. గ్రామ అభివృద్ధి కోసం మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ ప్రతీ ఇంటికీ అభివృద్ధి చేర్చేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. అదేవిధంగా ప్రజల సూచనలతో,




అవసరాలను గుర్తించి పారదర్శకతతో సర్పంచ్ పదవి నిర్వహిస్తానని తెలిపారు. గ్రామ రాజకీయాలకు కొత్త దిశ ఇవ్వడానికి సమయం ఆసన్నమైందని, ప్రజలు ఆశిస్తున్న మార్పును తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

### -మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

### -ఉత్తమ విద్యార్థులకు చెక్కులు అందజేసిన నెల్లి ఫౌండేషన్ సభ్యులు





**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి హుజూర్ నగర్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు గత సంవత్సరం పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన పారితోషక చెక్కులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి అధ్యక్షతన అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నెల్లి ఫౌండేషన్ వారు ఇచ్చిన ఈ పారితోషక చెక్కులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులను దృష్టిలో ఉంచుకొని చెక్కులను అందజేసిన నెల్లి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలుపారు. కార్యక్రమంలో మండల నోడల అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి సైదులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు ...వ్యవసాయాధికారిని పూజ

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) : వరి కోతల అనంతరం మిగిలిన వరి కొయ్యలను కాల్చవద్దని సంస్థాన్ నారాయణపురం మండల వ్యవసాయ అధికారిని పూజ రైతులను కోరారు. గురువారం ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోయి కర్బన శాతం పెంచే ప్రక్రియ తగ్గిపోతుందన్నారు. నేల నాణ్యత దెబ్బ తినడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, పంట దిగుబడి తగ్గుతుందని వివరించారు. వరి కొయ్యలను కాల్చిన సమయంలో భారీగా కార్బన్డయాక్సైడ్, మిథేన్, నైట్ డ్రెస్ ఆక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదల ఐ ప్రజారోగ్యంపై ప్రభావం చూపిస్తుంది అన్నారు. వరి కోతల అనంతరం రెండు మూడు రోజుల తర్వాత నీటిలో నానబెట్టి న సింగిల్ సూపర్ ఫాస్ట్ పేటను చెల్లి పచ్చిరొట్ట ఎరువుగా వాడుకోవచ్చు నని తెలిపారు.



# సంస్థాన్ నారాయణపురం మండలంలో...రెండో రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

### సర్పంచులకు 35, వార్డు సభ్యులకు 135 నామినేషన్ లు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండో రోజు నామినేషన్ల జోరు కొనసాగింది. గురువారం సర్పంచ్ అభ్యర్థులుగా 35 మంది నామినేషన్లు వేయగా, వార్డు సభ్యులుగా 135 మంది నామినేషన్లను వేశారు. చిమిర్యాల క్లస్టర్లో సర్పంచ్ లకు ఏడు, వార్డు సభ్యులకు 20 నామినేషన్లు వేశారు. చిల్లాపురం క్లస్టర్లో సర్పంచ్ లకు రెండు, వార్డు సభ్యులకు నాలుగు నామినేషన్లు వేశారు. జనగాం క్లస్టర్ లో సర్పంచ్ నాలుగు, వార్డు సభ్యులకు 13 నామినేషన్లు వేశారు. సంస్థాన్ నారాయణపురం క్లస్టర్ లో సర్పంచ్ లకు ఆరు, వార్డు సభ్యులకు 46 నామినేషన్లు వేశారు. పుట్టపాక క్లస్టర్ లో సర్పంచ్లకు ఒకటి, వార్డు సభ్యులకు ఎనిమిది నామినేషన్లు వేశారు. సర్వే క్లస్టర్ లో సర్పంచ్లకు 11, వార్డు సభ్యులకు 33 నామినేషన్లు వచ్చాయి. వావిల్లపల్లి క్లస్టర్లో సర్పంచ్లకు నాలుగు, వార్డు సభ్యులకు 11 నామినేషన్లు వేశారు. రెండు రోజుల్లో మొత్తం సర్పంచులకు 65 నామినేషన్లు, వార్డు సభ్యులకు మొత్తం 191 నామినేషన్లు వేశారు.

# కొయ్యలగూడెం సర్పంచ్ స్థానానికి కైరంకొండ స్వప్న నామినేషన్ దాఖలు

### గ్రామ అభివృద్ధి,యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ

**చౌటుప్పల్, డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి )**

: కొయ్యలగూడెం గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కైరంకొండ స్వప్న తెలిపారు. గురువారం ఆమె స్థానిక నామినేషన్ కేంద్రంలో సర్పంచ్ స్థానం కోసం దరఖాస్తు దాఖలు చేశారు. మొదటగా స్థానిక రామాలయంలో వార్డు సభ్యుల అభ్యర్థులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా గ్రామానికి సర్పంచ్ లేకపోవడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. గ్రామం లోతాగునీరు, మురుగు కాల్వలు, రహదారులు, స్ట్రీట్‌లైట్లు మెరుగుపరచడం,



యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం సహాయక బృందాల బలోపేతం, రైతులకు అవసరమైన గ్రామ సౌకర్యాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యాలు అని తెలిపారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకతను కాపాడుతూ, గ్రామ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బూరుగడ్డ ఆలయంలో ప్రత్యేక పూజలు



**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోనీ బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం లో గురువారం కోరల పౌర్ణమి సందర్భంగా అనంతపద్మనాభ స్వామి వారికి, ధ్రువమూర్తులకు, ఉత్సవ విగ్రహాలకు అభిషేకము తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు పి. శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, జి శ్రీనివాసరెడ్డి, వై రమేష్, వై ఉపేందర్, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగ్దేవి హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**హుజూర్ నగర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని వాగ్దేవి హై స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని పాఠశాల కరెస్పాండెంట్ జాల.జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ గంగాధర్ లు అన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులలోనే కాకుండా క్రమ శిక్షణతో వారు పోషించిన పాత్రలను నిజ జీవితంలో సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, రాష్ట్ర మంత్రులుగా, కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ప్రిన్సిపాల్ గా తమ తమ పాత్రలను పోషించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు నాగలక్ష్మి, మౌనిక, రుక్షణ, సుష్మా, కళ్యాణి, మనీషా, ఉమ, సునీత, మనోజ్ఞ, జ్యోతి, విజయశ్రీ, గృహ, ఉపేంద్ర, రమ్య, సునీత, ఇంద్రజ, పుష్ప, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి వేడుకలు

హుజూర్ నగర్, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):

ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ లెజెండ్ హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొంజేటి రోశయ్య 4 వ వర్ధంతి సందర్భంగా వాసవి సత్రంలో ఆర్యవైశ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోవాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరెవల్లి వెంకటేశ్వర్లు (కొండలు), కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, అధ్యక్షురాలు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, జెడ్ సి ఉప్పల రామ నరేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరుగంటి నరసింహారావు, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, కాలంగి నరసింహారావు, మా శెట్టి చిరంజీవి, మా శెట్టి గణేషు, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నందికొండ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**నాగార్జునసాగర్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

నందికొండ పట్టణంలో చిన్నారుల భవిష్యత్తుకు భరోసానిచ్చే దిశగా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ వేణు అధ్యక్షతన గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు,మున్సిపాలిటీ పట్టణ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున కమిటీ సమావేశాలు నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ చింత వేణు








మాట్లాడుతూ ప్రతి చిన్నారి వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన నైతిక బాధ్యత మనపై ఉంది అని అన్నారు.నందికొండ పట్టణంలో బాలల హక్కుల ఉల్లంఘనలు,బాల కార్మిక వ్యవస్థ బాల్య వివాహాలను సమూలంగా అరికట్టేందుకు,కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు,బాలలపై లైంగిక వేధింపులు ,బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 ,కు ఫోన్ చేసి సమాచారం అందించాలనరు తదుపరి తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరముల లోపు బాలలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్షిప్ ద్వారా ప్రతినెల రూపాయలు 4000 ఆర్థిక సహాయం పొందవచ్చు అని తెలిపారు, అలాగే పిల్లలేని దంపతులు ఐసిడిఎస్ కార్యాలయం ద్వారా అప్లికేషన్ పెట్టుకొని పిల్లలను దత్తత తీసుకోవచ్చని అన్నారు,ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి,ఎ సి డి పి ఓ సువర్ణ,సూపర్వైజర్ రమాదేవి, డిసిపిఓ గణేష్,ఎల్ సి పి ఓ వెంకన్న,డి సి పి యు మహేష్,రమణి,టిఎంటి పద్మ,వార్డు ఆఫీసర్స్,ఆర్ పి లు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రజలు సహకరించాలి : సి ఐ

**హాలియా,డిసెంబర్4(ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు కోరారు.జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని రామడుగు పగవానికుంట గ్రామాలలో స్థానిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి సంఘటనలు జరగకుండా,ఎన్నికల నియమావళి అనుసరిస్తూ ప్రజలు పోలీసులకు సహకరించాలని






కోరారు.సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తెలిపారు ఈ సందర్భంగా అభ్యర్థులు ప్రచార సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి ముందస్తు సమావేశాల గురించి తెలియజేశారు.ప్రార్థన స్థలాలు, మందిరాల వద్ద ప్రచారం నిర్వహించరాదన్నారు.అభ్యర్థులు ఎవరు కూడా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయొద్దని తెలిపారు.సమావేశంలో ఆయా గ్రామాల విలేజ్ పోలీస్ లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార రథంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత







**యాదగిరిగుట్ట డిసెంబర్4(ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గల మల్లాపురం గ్రామ శివారు లో ఉన్న గోశాల వద్ద ఎన్నికల ప్రచార రథంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని యాదగిరిగుట్ట పోలీసులు పట్టుకున్నారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ కోడ్ అమలు లో ఉన్న నేపద్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ తనిఖీల్లో మల్లాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయిన కర్రె వెంకటయ్య ప్రచార రథ వాహనం ను తనిఖీ చేయగా అందులో మద్యం లభించింది . కర్రె వెంకటయ్య ఆదేశాల మేరకు కర్రె లింగస్వామి అక్రమంగా మద్యం ను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అ ప్రచార రథాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించి సీజ్ చేసి, వారి పై కేసు నమోదు చేయడం జరిగింది. కావున అభ్యర్థులందరికీ తెలియజేయునది ఏమనగా ప్రచార రథాలు పర్మిషన్ లేకుండా నడిపిన, ఎలక్షన్ కమిషన్ సమయ పరిమితులు మించి ప్రచారాలు చేసిన, అక్రమంగా మద్యం తరలించిన, ఓటర్లను ఓట్ల కోసం ప్రలోభాలకు గురిచేసినచో చట్టపరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంద అని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## వైద్య ఆరోగ్య పర్యవేక్షణతో సమీక్ష సమావేశం

ఐ డి ఒ సి కార్యాలయంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్ష సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూఎన్సీడీ ఆన్లైన్ హెచ్ఐ ఎం ఎస్ ఆన్లైన్ తదితర అన్ని ఆన్లైన్ ప్రోగ్రామ్లను క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న కాన్పులు, క్షయవ్యాధి నియంత్రణ, కుష్ఠ వ్యాధి కార్యక్రమాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీఎచ్సీ వారీగా సమీక్షించారు. ప్రతి పిఎచ్సీ స్థాయిలో సమీక్ష సమావేశాలను నెలలో రెండు సార్లు నిర్వహించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహించాలని, ఉదయం ఓపి సేవలను పూర్తిగా నిర్వహించాల్సిందిగా తెలియజేశారు. ప్రతి నెల మూడవ వారంలో శ్రమదానం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పనికిరాని వస్తువులను ముగ్గురు సభ్యుల కమిటీ ద్వారా పరిశీలించి తొలగించాలని సూచించారు. స్కూళ్లు కాలేజీలలో వైద్య శిబిరాలు నిర్వహించి, వాటికి సంబంధించిన రిపోర్టులను సమయానికి పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ మాత-శిశు సురక్ష కార్యక్రమాలు,కుటుంబ నియంత్రణ కార్యక్రమాలుపై సమీక్షించారు. ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ,అన్ని వివరాలను సకాలంలో నమోదు చేయాలని, క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి, పాల్గొన్నారు.

## ఆకర్షనీయంగా ఉన్నాయి.. చైతన్య ప్రిన్సిపాల్ గోపాల్ ..

సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ఈ ప్రదేశంలో నేటి తరం గిరిజన బాల బాలికలకు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో పర్యాటకులకు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలంలోని రాజుపేట కాలనీలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల బాల బాలికలు రెండువందల యాభై మంది మరియు పన్నెండు మంది ఉపాధ్యాయునీలు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి మ్యూజియం ప్రాంగణంలోనే భోజన కార్యక్రమాలు ముగించుకొని, చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పి ఓ రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అలాగే మ్యూజియం ప్రాంగణంలో ఉన్న పాతకాలపు ఇండ్లు వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందని పిల్లలు వారు తెచ్చుకున్న భోజనాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు సంతోషాన్ని పంచుకుంటూ భోజన కార్యక్రమాలు ముగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత పాఠశాల ప్రైమరి ఇంచార్జ్, కోఆర్డినేటర్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ స్వతంజలి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, రేణుక, పూజిత, వెంకటేశ్వరి, స్వాతి, సుప్రియ, సంధ్య మరియు మ్యూజియం నిర్వహకులు మాధవి, చలపతిరావు మరియు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీశ్రీశ్రీ కడప రాయుడు జాతర మహోత్సవాలు : - తరలి వచ్చిన భక్త జనం..

ధన్వాడ: నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలో గున్ముకుల గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కడప రాయుడు స్వామి వారి జాతర మహోత్సవాలు గురువారం కన్నుల వైభవంగా ప్రారంభమయ్యాయి. కడప రాయుడు ఉత్సవాల సందర్భంగా ధన్వాడ,, మరికల్, మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, నర్వా, వివిధ మండలాల్లోని వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో జాతర మహోత్సవాలకు హాజరయ్యారు. జాతరలో భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులను ఘనంగా నిర్వహించారు. ఈ జాతర వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. జాతర సందర్భంగా భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు.

## ఇల్లందు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ దిండిగాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిక.

ఇల్లందు మండలానికి చెందిన ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకుడు న్యాయవాది అయిన సువర్ణ పాక సత్యనారాయణ ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్, సువర్ణపాక సత్యనారాయణ లు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ పల్లెలను అభివృద్ధి పదంలో సాగించారని రైతులను బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో నిలిచారని వారు కొనియాడారు. మళ్లీ రానున్నది బి ఆర్ ఎస్ పార్టీ అని కెసిఆర్ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి చెందిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం చేరిందన్నారు కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి ఆగిందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ కేసీఆర్ సువర్ణ పాలన గురించి తలుచుకుంటున్నారని మళ్ళీ ఎప్పుడు వస్తాడా కేసీఆర్ అని ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు ఈ సమావేశంలో తిలక్ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా సువర్ణపాక సత్యనారాయణ ఆమోదం జరిగిందని వారు తెలిపారు పార్టీలో చేరిన వారిలో కల్తీ వినోద్ తాటి బాస్ వెంకటేష్ రాంబాబు తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు సుదర్శన్ రంగనాథ్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రబీ స్థానిక నాయకులు ఎండి ముస్తఫా సదరం మహేష్ పోతిరెడ్డి సారంగపాణి వెంకట్ రామ్, బోదు గడ్డ వెంకన్న, స్టాలిన్, నరసయ్య, నాగరాజు, సారం మహేష్,చిన్నారి నాను, వెంకటేష్,కృష్ణవేణి,కుమార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 15 వ బెటాలియన్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి.

సత్తుపల్లి మండలం బి.గంగారం లో గల 15 వ బెటాలియన్ నందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలను బెటాలియన్ కమాండెంట్ ఎన్ పెద్దబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ అధికారులు,సిబ్బంది రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రోశయ్య ప్రజాసేవ ,రాజకీయ ప్రస్థానం, పరిపాలన నైపుణ్యాలను స్మరించుకుంటూ అధికారులు ,సిబ్బంది అందరూ రెండు నిమిషాలు నిశ్శబ్ద ప్రార్థన నిర్వహించారు.